## పిరియాడికల్ బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలి : కలెక్టర్

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పిరియాడికల్ బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో రోడ్లు, రహదారులు, పంచాయితీ రాజ్ రోడ్ల నిర్మాణ పనులను సమీక్షిస్తూ ఆర్ అండ్ బీ శాఖ ద్వారా గత సంవత్సరం 16 కోట్ల 71 లక్షల ఖర్చుతో 46.39 కిలోమీటర్ల బీటీ రోడ్డు పునరుద్ధరణకు చేపట్టిన 9 పనులను, ఈ ఆర్థిక సంవత్సరం 47 కోట్ల 68 లక్షల వ్యయంతో 87.51 కిలో మీటర్ల మేర రోడ్డు పునరుద్ధరణ చేపట్టిన 15 పనులకు సంబంధించి టెండర్లు పూర్తయిన వాటికి వెంటనే బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ దశ, అగ్రిమెంట్ పూర్తి కానీ వాటిపై తగు చర్యలు తీసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన మెషినరీ అందుబాటులో ఉచుకొని కూలీలకు ఎక్కువ పెట్టి నిర్ధారిత సమయంలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఈఈ వెంకటేశం, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




## యాసంగి వరి కొనుగోలుపై అధికారులతో సమావేశం

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** యాసంగి వరి కొనుగోలు కేంద్రాలు 2022-23పై శుక్రవారం ప్రణాళిక సమావేశాన్ని సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆధ్య ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అనువుగా వరి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకొని ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లులకు వరి ధాన్యం కేటాయింపు నిల్వ స్థలం ఏర్పాటుపై మిల్ల ర్లకు ఆదేశాలు జారీ చేవారు. సమావేశంలో డిఎస్ఓ,డిఆర్‌డిఓ,ఎడి అగ్రికల్చర్ డిసిఓ, డిఎంఓ, డిఎ ల్ఓ,ఎఫ్‌సిఐ డిఎం, డిటిలు, రవాణా కాంట్రాక్టర్లు, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి


మాట్లాడుతన్న పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం

## డైరెక్టర్ పదవి పోతుందనే అక్కసుతోనే ఆరోపణలు

**రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం**

**రామాయంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
తన డైరెక్టర్ పదవి పోతుందనే అక్కసుతోనే నాపై ఆరోపణలు చేశారని రామాయంపేట పీఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. శుక్రవారం నాడు స్థానిక సహకార సంఘంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామాయంపేట పీఏసీఎస్‌లో డైరెక్టర్‌గా కొనసాగుతున్న దేవుని నర్సింలుకు ముగ్గురు పిల్లలు ఉన్నారని చేసిన ఫిర్యాదుతో తన పదవి పోతుందనే అక్కసుతోనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. గురువారం నాడు ఇద్దరు డైరెక్టర్‌లు కాంగ్రెస్ నాయకులతో కలిసిచేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని అన్నారు. నర్సింలుపై బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ రమావత్ నరేందర్ అనే వ్యక్తి నర్సింలుకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, అయినా డైరెక్టర్‌గా కొనసాగుతున్నారని మూడు నెలల కిందట జిల్లా కోపరేటివ్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు విచారణ జరపగా, ముగ్గురు పిల్లలు ఉన్నారని తేలిందని, దీంతో నర్సింలుకు పది రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు కూడా అందినట్లు వివరించారు. ఈ నోటీసుతో నర్సింలు కోర్డుకు వెళ్లగా ఈ నెల 28న తీర్పు వచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఎలాగైనా తన పదవి పోతుందని భావించిన దేవుని నర్సింలు, తానే ఫిర్యాదు చేసినట్లుగా భావించి, తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. నిజానికి గోనే సంచులు ఆర్డివో నుండి సివిల్ సప్లై ద్వారా సరఫరా చేస్తారని అన్నారు. గోనె సంచులను కొనడం గాని, అమ్మడం గాని పీఏసిఎస్ వారికి ఎలాంటి సంబంధం ఉండదన్నారు. మిగిలిన గోనె సంచులు కూడా పీఏసీఎస్ సీఈవో ద్వారా తిరిగి సివిల్ సప్లై వారికి పంపించడం జరగుతుందన్నారు. కనీస అవగాహన లేకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రైతులు, ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈవిషయంలో చట్టపరంగా ఎలాంటి విచారణకైనా తాను సిద్దమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బక్కన్నగారి సులోచన, డైరెక్టర్‌లు పి. సుధాకర్‌రెడ్డి, ఊడెం లక్ష్మారెడ్డి, రమావత్ లక్ష్మి, లద్ద నిర్మల, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి పాలన

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అవినీతి పాలన కొనసాగుతుందని, ఇక మెదక్ నియోజకవర్గానికైతే స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రామాయంపేట మండలం దామరచెర్వు గ్రామంలో శక్తి కేంద్ర ఇంచార్జి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పడి, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మద్యం ఆదాయం 7వేల కోట్లు ఉండగా ప్రస్తుతం అది 45 కోట్లకు పెరిగిందన్నారు. ఊరూర బెల్టు షాపులు నిర్వహిస్తూ, ప్రజలకు మద్యం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలాగా చూస్తూ, ప్రజలను మద్యానికి బానిసలుగా తయారు చేశారని దుయ్యబట్టారు. కేంద్రం ఇస్తున్న పథకాలు పేరు మార్చి రాష్ట్ర పథకాలుగా చెలామణి చేస్తున్నారని అన్నారు. కేంద్రనుండి వస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రానికి రాకుండా చేస్తూ, వాటి గురించి ప్రజలకు తెలియకుండా చేస్తూ విష రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు వస్తున్న కేంద్ర నిధుల గురించి, గ్రామాలలో జరగుతున్న పనుల గురించి వివరించారు. ఇక స్థానికంగా మెదక్ ఎమ్మెల్యేగా మూడు సార్లు పదవిని చేపట్టిన పద్మాదేవేందర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ఎంతసేపూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపడుతున్న పథకాలను వల్లిస్తూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు శంకర్, సహ ఇంచార్జి నాగరాజ్‌గౌడ్, బూత్ అధ్యక్షులు అశోక్, రంజిత్, హరీష్, వినయ్, మధు, కనకయ్య, సాయి, రాజ్, రామ్, సందీప్ పాల్గొన్నారు.

## పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**నిజాంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండలంలోని నస్కల్ గ్రామంలో గల రైతు వేదికలో శుక్రవారం రోజున చల్మెడ, నందరగోకుల్, నగరం, రాంపూర్ రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ, మరియు ఏపీజీవీబీ బ్యాంకు అధికారుల ద్వారా రైతులకు వ్యవసాయ అంశాల గురించి, పంట రుణాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో ఎరువుల వాడకం మరియు చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్, గ్రామ సర్పంచ్ కవిత, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మల్లేశం, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గణేష్, కోఆర్డినేటర్ విజయ్, నాతి లక్ష్మాగౌడ్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలకు కేరాఫ్ హబ్‌గా సిద్దిపేట

**మంత్రి తన్నీరు హరీష్‌రావు**


స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట వ్యాపార, వాణిజ్య, విద్య, క్రీడా, సేవ, ఆరోగ్య, ఆహ్లాదకర, ఆధ్యాత్మికంగా పురోగతి చెంది అన్ని రంగాలకు కేరాఫ్ హబ్‌గా మారిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని 4వ వార్డు బ్యాంకు కాలనీలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా అధ్వర్యంలోని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవన నిర్మాణ పనులకు యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ సూర్యచంద్రతేజతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా కాళేశ్వరం ద్వారా గోదావరి నీటి వసతి వచ్చిందని. త్వరలోనే రైల్వే సౌకర్యం రానుందన్నారు. కొండపోచమ్మ సాగర్ వద్ద కోకాకోలా కంపెనీ భారీ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ భారత దేశంలో అతిపెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ రైస్ మిల్లు వర్గలలో రానుందన్నారు. బెజ్జంకి మండలం దాచారం వద్ద భారీ గ్రానైట్ ఫ్యాక్టరీ వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత యువత కోసం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెట్విన్, న్యాక్, ఎల్అండ్‌టీ, అర్ఎస్ఈటీఐ ద్వారా ఇచ్చే శిక్షణలు పొంది యువత స్వయం ఉపాధి ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలన్నారు. సిద్దిపేటలో నెలకొల్పిన శిక్షణ కేంద్రాలకు యువత మొగ్గ చూపేలా సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. జిల్లాలో 140 బ్యాంకులు ఉన్నాయని అందులో సిద్దిపేటలోనే 30 బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. సిద్దిపేట వ్యవసాయ వృద్ధి పెరగటంతో పాటు వేగంగా పారిశ్రామిక అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజన్ను, సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ కొండం కవిత సంపత్‌రెడ్డి,రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్, సిద్దిపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

**పై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై పొన్నాల శివారులో నిర్మించిన పై ఓవర్ బ్రిడ్జిని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. పొన్నాల జంక్షన్ వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాదాల నివారణలో భాగంగా పై ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. త్వరలోనే ఇదే జంక్షన్ సమీపంలో సిద్దిపేట నుంచి కరీంనగర్ వైపునకు ఫ్రీ లెఫ్ట్ తీసుకుని వెళ్లేలా సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామని మంత్రి తెలిపారు. పై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన అనంతరం మంత్రి హరీష్‌రావు బుల్లెట్‌పై కాసేపు ప్రయాణించారు.

### గ్రామ పంచాయతీల్లో వివిధ పనులను గుర్తించి

# కూలీలకు పనులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:**
ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామ పంచాయితీలో వివిధ పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఆర్‌డీవో ద్వారా మండల వారీగా చేపట్టిన వివిధ కార్యక్రమాల అమలు, ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు కూలీ 257 రూపాయలు పొందేలా ప్రతి గ్రామ పంచాయతీలో 50 నుండి 200 మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వంద శాతం ఆధార్ అనుసంధానమయ్యేలా, మస్టర్ రోల్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జిల్లాలోని 550 గ్రామ పంచాయితీలు, నివాస ప్రాంతాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు గాను స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసిన ప్రాంగణాలలో క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి వాడుకలో ఉంచాలన్నారు. ఇంకా 81 ప్రాంతాలలో వెంటనే స్థలాలను గుర్తించి క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంపై సమీక్షిస్తూ రహదారులకు ఇరువైపులా మల్టీ లెవెల్ ప్లాంటేషన్ జరగాలని, ప్రతి మొక్క జీవించేలా చూడాలని, చనిపోయిన, ఎండిపోయిన మొక్కల స్థానంలో పెద్ద మొక్కలు నాటాలని సూచించారు. గ్రామ పంచాయితీ వారిగా ఏఏ రకాలు ఎన్ని మొక్కలు కావాలి, నర్సరీలలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయి, ఇంకా కావలసిన మొక్కలపై డీఆర్‌డీవోకు ఇండెంట్ ఇవ్వాలని, అటవీ శాఖ నుండి లేదా హెచ్‌ఎండీఏ ద్వారా సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వైకుంఠదామం వినియోగంలో ఉండేలా నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన మన ఊరు మన బడి పాఠశాలలో కిచెన్ షెడ్లు, ప్రహరి గోడలు, శౌచాలయాలు నిర్మాణ పనులకు ఇచ్చిన మంజూరీలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకట శైలేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా



టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తదితరులు

## జిల్లాలో ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ పథకాల పనితీరుపై జిల్లా కలెక్టర్లతో హైదారాబాద్ నుంచి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జీవో 58,59 వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేస్తామన్నారు. అయిల్‌ఫామ్ మొక్కల పెంపకం సంవత్సర లక్ష్యాన్ని చేరుకునేలా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వివరించారు. ప్రభుత్వ పథకాలను జిల్లాలో పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, డిఎఓ శివప్రసాద్, డిహెచ్ఓ రామలక్ష్మీ, శ్యాంప్ర సాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖాదీర్ ఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి, అబ్బాస్**

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:**
మెదక్ పోలీసులు ఖాదీర్ ఖాన్‌పై చైన్ స్నాచింగ్ కేసు బనాయించి చిత్రహింసలకు గురిచేసి ఖాదీర్ ఖాన్ మరణానికి కారకులయ్యారని, దొంగతనంతో సంబంధం లేని వ్యక్తిని అరెస్టు చేసి హింసించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, ఖాదీర్ ఖాన్ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూంతో పాటు అలాగే వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ అన్నారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో చైన్ స్నాచింగ్ కేసులో అనుమానితుడిగా ఖాదీర్ ఖాన్‌ను అరెస్టు చేసి పోలీసులు నేరం ఒప్పించడం కోసం తీవ్రంగా కొట్టడంతో చనిపోయాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారన్నారు. వీపు మీద కమిలిన దెబ్బలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, జనవరి 29న ఖాదీర్ ఖాన్‌ను అరెస్టు చేశారని, చైన్ స్నాచింగ్ జరిగిన రోజు తను ఊరిలో లేనని ఎంత చెప్పినా వినకుండా ఫిబ్రవరి 3 వరకు విచారణ పేరుతో థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురి చేశారన్నారు. నేరంతో ఖాదిర్ ఖాన్‌కు సంబంధం లేదని నిర్ధారణ అయ్యాక గుట్టుచప్పుడు కాకుండా వదిలేశారని, కిడ్నీ ప్రాంతంలో తగిలిన దెబ్బల కారణంగా జనవరి 5న హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన ఖాదిర్ ఖాన్ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. నేరంతో సంబంధం లేని వ్యక్తిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి హింసించడం అత్యంత దుర్మార్గమని, కుటుంబ పెద్ద ఖాదిర్ ఖాన్ మరణంతో భార్య, ముగ్గురు పిల్లలు అనాధలయ్యారు. పోలీసులు చేసిన తప్పుకు ఓ నిండుప్రాణం పోయిందన్నారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని వారు తెలియజేశారు. ఎండి సర్దార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, కోశాధికారి నర్సమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అబ్బాస్

## రామాయంపేట మున్సిపల్ బడ్జెట్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
రామాయంపేట మున్సిపాలిటీలో శుక్రవారం నాడు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ హాజరయ్యారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయ వ్యయాలు ఇట్టి బడ్జెట్ సమావేశంలో చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరములో మున్సిపల్ ఆదాయం 3కోట్ల 7లక్షల ఆదాయం కాగా 3కోట్ల 1లక్ష ఖర్చుగా బడ్జెట్ చేశారు. ఈ బడ్జెట్‌కు పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమీషనర్ ఉమాదేవి, ఏఈ సాయిరాంరెడ్డి, అకౌంటెంట్ రేణుక, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, చంద్రపు శోభకొండల్‌రెడ్డి, దేమె యాదగిరి, మల్యాల కవితా కిషన్, దేవుని జయ రాజు, చింతల రాధాభవాని యాదగిరి, చిలుక గంగాధర్, సరాఫ్ సౌభాగ్య శ్యామ్, మెప్మా టీఎంసి సునీత పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**నిజాంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః**
నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం ఎన్ఆర్‌జిఎస్ మరియు ఎంపీ నిధుల ద్వారా సుమారు రూ.70 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణి మధుసూధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ సేవలను కొనియాడారు. మండల వైస్ ఎంపిపి అందె ఇందిరా కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ రంగ పద్మలత నర్సింలు, మాజీ సర్పంచ్ భవాని వెంకట్‌గౌడ్, జోగేలి రాజు పాల్గొన్నారు.

# మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై ప్రభుత్వం స్పందించాలి

**ఏబివిపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆదిత్య**

**హుస్నాబాద్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త**
వరంగల్ కాకతీయ మెడకల్ కళాశాలలో మెడికో గిరిజన విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య యత్నానికిపాల్పడిన సంఘటనపై ప్రభుత్వానికి చీమకుట్టిన్లయినాకనిపించడం లేదని ఈ సంఘటనపై రాష్ట్రమంత్రి హరీష్‌రావు స్పందించి ఒక ప్రకటన చేయాలని ఏబివిపిరాష్ట్ర కార్యవర్గసభ్యులు సావుల ఆదిత్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు ఎందుకు జరిగిందో తేల్చాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో పలు అంశాలపై మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రశ్నించారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని అలాగే పాఠశాలలో మధ్యాహ్నభోజనం నిర్వహణ సరిగాలేదని పురుగుల అన్నంతో పాటు నీళ్ళ చారుతోనేచేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు సావుల ఆదిత్య, రాకేష్, చరణ్, రాజేష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏబివిపి విద్యార్థి సంఘం నాయకులు

### సమయానుకూలంగా బస్‌సర్వీస్‌లు నడపాలి

**ఏఐపిఎస్‌యూ కో కన్వీనర్ గడిపె సుజిత్‌కుమార్**

హుస్నాబాద్ ప్రాంత ఆర్టీసిడిపో విద్యార్థులకనుగుణంగా బస్‌సర్వీస్‌లు నడపకపోవడం వల్ల తరగతులు కోల్పోతున్నారని విద్యార్థులకనుగుణంగా నడపాలని ఏఐపిఎస్‌యూ కో కన్వీనర్ గడిపె సుజిత్‌కుమార్ విజ్ఞప్తి చేస్తూ ఈ మేరకు డిపో ఇంచార్జినర్సయ్యకు వినతిపత్రంసమర్పించారు. హుస్నాబాద్ పరిధిలోని మహ్మదాపూర్,నాగారం, మీరాజపూర్,తోటపల్లి,గొల్లకుంట,కట్కూర్,ఉల్లంపల్లి,మడద,అంతకపేట,గండిపల్లి,రామవరం,కుందనవానిపల్లి,గౌరవెల్లి,జనగాం,పోతారం(జె)గ్రామలకు సమయానుకూలంగా బస్‌సర్వీస్‌లను నడపివిద్యార్థులకు నష్టం వాటిల్లకుండా చూడాలని వారు కోరారు. నార్లాపురం రంజిత్,బండారి సాయినరేష్, ఎర్రవెల్లి చందు,గూళ్ళ సృజన్‌తదితరు లున్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## కమిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

**మెదక్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణ శివారులోని పసుపు లేరు ఒడ్డునగల రేణుకా అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం రేణుకా మాత ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న కమిటీ హాల్, దుకాణ సముదాయానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణాగౌడ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం. గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, గౌడ సంఘం నాయకులు ముత్యంగౌడ్, ప్రవీణ్ గౌడ్, అశోక్‌గౌడ్, పనార్దన్‌గౌడ్, రమేష్‌గౌడ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉమారాజాగౌడ్ తదితరులు

**కొల్చారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కొల్చారం గ్రామాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచి కరెంట్ ఉమారాజాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, టీఆర్ఎస్ పార్టీ నేత సంజీవ రావు అన్నారు. శుక్రవారం కొల్చారంలోని ఎస్సీ కాలనీలో ఈజీఎస్ నిధుల తో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింద న్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి చెన్నయ్య, వార్డు సభ్యులు మహ మ్మద్, మహేశ్వర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, నీరుడి వెంకటేశం, వెంకన్నగారి కృష్ణ, కారోబార్ వడ్ల ప్రభాకర్, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, చిన్న రాములు, గ్యాస్ కృష్ణ, ఆర్కెల నాగయ్య, కిష్టయ్య, సంజీవరావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

**మెదక్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని 24వ వార్డు బ్రాహ్మణ వీధిలోని సరస్వతి శిశు మందిరంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అవయవాల్లో కన్ను చాలా ప్రధానమైందని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణికంఠ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ శోభ, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో వెలుగు నింపడానికే కంటివెలుగు



మాందాపూర్‌లో కంటి అద్దాలు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):** పేదల దృష్టి లోపాలను గుర్తించి వారి కళ్లల్లో వెలుగు నింపడమే సిఎం కెసిఆర్ లక్ష్యమని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండలం మాందాపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 రోజులుగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 51 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 44 వేలమంది కంటిపరీక్షలు చేయించుకుని అద్దాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లింగాల బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎల్లేశ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు కనకయ్య, యువరాజ్, శ్రీను, వెంకటేష్, అనిల్, ప్రజలు పాల్గొన్నారు.

## 26న పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

**కోహెడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఈనెల 26న పద్మశాలి కుల బాంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం మండల యువత అధ్యక్షులు గోవిందు వెంకటేశం నేత తెలిపారు. పద్మశాలి ఆత్మీయ సమ్మేళానికి మండల పరిధిలోని పద్మశాలి కుల బాంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి

**కొండపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండలపరిధిలోని అంకిరెడ్డిపల్లి లో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన రూ. 10 లక్షల సీసీ రోడ్డు పనులను ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య సర్పంచ్ లావణ్య నర్సిం హులు, ఎన్‌ఆర్ఇజిఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు కోల సద్గుణ రవీందర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎ కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మిగిలిపోయిన పను లను మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి దశల వారిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాలిగామ నర్సింగరావు, కిరణ్‌గౌడ్, గాలి బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టె ఐలయ్య, వడ్ల గాలయ్య, మైలారం శ్రీనివాస్, ఎగుర్ల తిరుపతి, బాల్‌నర్సయ్య, దండుగల లక్ష్మణ్, తలపాక శంకర్‌బాబు, కిష్టయ్య, గౌరయ్య, సాయి బాబా, నర్సయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

**కుకునూర్‌పల్లి హెల్త్ సెంటర్‌కు 108 అంబులెన్స్ మంజూరు చేయాలి**

నూతనంగా ఏర్పడిన కుకునూర్‌పల్లి మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు వైస్ ఎంపిపి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ వినతిపత్రం అందజేశారు. కుకునూర్‌పల్లి మండలా నికి 108 వాహనం లేకపోవడంతో అత్యవర సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల అవసరాలు ఇబ్బందులను దృష్టి లో పెట్టు కొని 108 అంబులెన్స్ వాహనం మంజూరు చేయాలన్నారు. ఈ విషయమై మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించినట్లు రవీందర్ తెలిపారు.



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎంపిపి

# వచ్చే మహాశివరాత్రికి శత చండీయాగాన్ని జరుపుకుందాం

### మంత్రి తన్నీరు హరీష్‌రావు





మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

పాలమాకుల గ్రామంలోని శంభూ దేవాలయంలో వచ్చే మహాశివరాత్రికి శతచండీయాగాన్ని జరుపు కుందామని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూరు మండలం పాల మాకుల గ్రామంలో శంభూ దేవాలయ పునర్ నిర్మాణ పనుల శంకుస్థాపన, విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు సీతతారామశర్మ మంత్రికి పూర్ణకుంభంతో ఆహ్వానం పలకగా స్వామివారిని దర్శించుకున్నారు. అనం తరం ఇయన మాట్లాడుతూ వెయ్యేళ్ల సంకల్పంతో చేపట్టిన ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా జరి పిన యాగంలో పాల్గొని శంభూ దేవుడి అశీస్సులు పొందినట్లు అయన తెలిపారు. శంభూ దేవుడి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా జీర్ణ దేవాల యాల పునరుద్ధరణ చాలా విశిష్టమైనదని వంద కొత్త దేవాలయాలతో సమానమని పేర్కొన్నారు. వెయ్యి ఏండ్ల చరిత్ర కలిగిన శంభూ దేవాలయాన్ని పునరు ద్ధరణ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే మహా శివరాత్రి వరకు పనులు పూర్తి చేసుకుందా మన్నారు.

అనంతరం రేణుకామాత ఆలయంలో నిర్మించిన గౌడ సంఘం ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కొండంరాజ్‌పల్లిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవిష్కరించి దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఘనపూర్‌లో దుర్గమ్మ గుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, జడ్పీటిసి తడిసిన ఉమా, సర్పంచ్ పంగ కుమార్, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, వేణుచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



బడంపేట జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్

## బడంపేట జాతర ఉత్సవాల్లో ఢిల్లీ వసంత్

**జహీరాబాద్ (కోహీర్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్నస్వామి, బ్రహరాం బికా మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాల్లో సామాజికి ఉద్యమ కారులు ఢిల్లీ వసంత్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నియో జకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవండుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్ పాటిల్, వఖీ చౌహాన్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డీఎల్పీఓ రాజీవ్‌కుమార్

**బెజ్జంకి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం డీఎల్పీఓ రాజీవ్ కుమార్ సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాల న్నారు. అలాగే గ్రామంలోని నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. అయన వెంట సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎంపిటీసి కోమిరే మల్లేశం, ఎంపివో విష్ణువర్దన్, ఉప సర్పంచ్ తిరుమల,పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహాలింగేశ్వరస్వామి ఆలయానికి రూ. 10 వేలు విరాళం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని మహాలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కరీంనగర్‌కు చెందిన డెలిసస్‌బేకరికి చెందిన తాటిపల్లి మునీందర్ పదివేల నూటపదహారు రూపాయల విరాళాన్ని సర్పంచ్ తోడేటి రమేష్‌కు అందచేసారు.

## మూగజీవాలకు నట్టల నివారణ మందులు వేయించాలి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్, ముంగి, మిర్జాపూర్(ఎన్) గ్రామాల్లో శుక్రవారం మూగజీవాలైన మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల్లో గొర్రెలు, మేకలు వ్యాధుల బారినపడకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా మూగజీవాలకు నట్టల నివారణ మందులు వేసినట్లు డాక్టర్ అజింక్యా వివరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది ఎంఏ ఘని పాల్గొన్నారు.

## మార్చి 12 వరకు రోడ్డు బంద్ పొడిగింపు

**జహీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వే ట్రాక్‌పై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెనను పురస్కరించుకుని జాతీయ రహదారి బంద్‌ను మార్చి 12వరకు పొడగించినట్లు ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ రహదారిపై గల రైల్వే ట్రాక్ వద్ద ఒకర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్నందున ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రోడ్డును బంద్ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నెల 25వరకు నిర్మాణం చేపట్టిన పనులకు క్యూరింగ్, రోడ్డు పనులు పూర్తి కానందున మార్చి 12వ తేదీ వరకు రోడ్డును బంద్ చేయనున్నట్లు ఆయన వివరించారు. అయితే బైకులు, ఆటోలు వెళ్లవచ్చని, నాలుగు చక్రాల వాహనాలు (కార్లు, లారీలు, బస్సులు) వెళ్లుటకు అనుమతి ఉండదన్నారు. పనులు పూర్తయిన వెంటనే అన్ని వాహనాల రాక పోకలకు అవకాశం ఉంటుందని, అందుకు వాహనదారులు సహకరించాలని ఆర్ అండ్ బి అధికారి వినతి చేశారు.

## డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీకి అరుదైన గౌరవం

**జహీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీకి అరుదైన గౌరవ దక్కింది. న్యూఢిల్లీలోని రీవైటలైజింగన రేయిన్‌ఫెడ్ అగ్రికల్చర్ నెట్వర్క్(ఆర్ఆర్ఏఎన్), నేషనల్ రేయిన్‌ఫెడ్ ఏరియా అథారిటి (ఎన్‌ఆర్ఏఏ)లు నిర్వహించిన పీపుల్స్ కన్వెన్షన్ ఆఫ్ విల్లేటనఫర్ మిలియన్స్ సభలో చిరుధాన్యా లపై చేసిన కృషికి డిడిఎస్ డైరెక్టర్ పివి సతీష్ చేస్తున్న కృషికి అవార్డును అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజేశ్వరీ రైనా మాట్లాడుతూ దేశంలో చిరుదాన్యాలపట్ల చర్చ కొనసాగుతుందంటే అందుకు డిడిఎస్ కృషి అమోఘమ న్నారు. 30 సంవత్సరాలుగా డిడిఎస్ చిరుధాన్యాలు, భూములు, ప్రజలకు ఆరోగ్యానికి, మహిళల అభ్యున్నతికి సామాజిక ఉన్నతికి డిడిఎస్ చేస్తున్న సేవ లను కొనియాడారు.డిడిఎస్ డైరెక్టర్ సతీష్ తరఫున మహిళా సంఘాల నేతలు బి లక్ష్మమ్మకు సీనియర్ డిడిఎస్ జీవవైవిధ్య రైతు, సిఈఓ అశోక్ దల్వాయి, నేషనలన రేయిన్ ఫెడ్ ఏరియా అథారిటీ అవార్డును బహుకరించారు.





అవార్డును అందుకుంటున్న డిడిఎస్ మహిళా సంఘాల ప్రతినిధులు





వీడ్కోలు సభలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

## పాపన్నపేటలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**పాపన్నపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివంపేట, టేక్మాల్, పాపన్నపేట ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్‌లు అవినాష్‌రెడ్డి, సుభాష్‌చందర్, నర్సింలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పై భిరుచి పెంచుకోవాలన్నారు. క్రమ శిక్షణతో అందుకున్న విద్యతో భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందన్నారు. వీడ్కోలు సభను పురస్కరించుకుని వారంరోజులుగా కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాట లకు అనుగుణంగా చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో అధ్యాపకులు బాగ్యలక్ష్మి, శిరీష, శ్రీను, రమేష్, శ్రీకాంత్, సంతోష్, జగదీష్, రాజు,రాము, సంధ్యారాణి, నరసింహులు, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : ఎంపిడిఓ



మాట్లాడుతున్న ఎంపిడిఓ రాజశేఖర్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తమకు అప్పగించిన పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రం నాగల్‌గిద్దలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కవ్‌లాస్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో కొన సాగుతున్న ఉపాధిహామి పనుల్లో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా కొనసాగించాలన్నారు. గ్రామాల్లోని నర్సరీలపై, రోడ్ల వెంటన నాటిన మొక్కల సంరక్షణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామాల్లో అర్హులైనవారికి పెన్షన్లు మంజూరుకు ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్తులకు పంచాయితీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల సాధా రణ సర్వసభ్యసమావేశం శుక్రవారం సాదాసీదాగా ముగిసింది. నియోజక వర్గంలోని మొగుడంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు మంజూరైన నిధుల వివరాలను సభలో అధికారులు వినిపించడం లేదని జడ్పీటిసి సభ్యురాలు అరుణ విజయమోహన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామాల్లో కొనసాగు తున్న అభివృద్ధి పనులవివరాలను అధికారులు ప్రజాప్రతినిధులకు పూర్తిస్థాయి లో వినిపించడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు మాట్లా డుతూ మండలానికి సంబందించిన పనుల వివరాలను అధికారులు ఎప్పటికి అప్పుడు ప్రజాప్రతినిధులకు వివరించాలని, అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవతుందన్నారు. అంతుకు ముందు ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను సభలో వెల్లడించారు. ఎంపిపి ఉపాధ్యక్షులు షబానాబేగం, ఎంపిడిఓ మహేష్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



మొగుడంపల్లి మండల సభ కొనసాగుతున్న దృశ్యం



తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం వద్ద వస్తువుల విక్రయంకు సంబంధించి దేవదాయ ధర్మదాయ వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

### తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం

## ఆదాయం రూ. 55.35 లక్షలు

**కౌడిపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం వద్ద వివిధ వస్తువుల విక్రయాలకు సంబంధించి షాపులకు, వేలంపాట నిర్వ హించగా రూ. 55.35 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ మోహన్‌రెడ్డి తెలి పారు. శుక్రవారం మెదక్ దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శివరాజ్, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో 10 మార్చి 2023 నుండి 11 మార్చి 2024 సంవత్సరానికిగాను కొబ్బరి కాయల విక్రయానికి రూ. 28 లక్షలు, తినుబండరాల విక్రయాలకుగాను షాపు నం.1కి రూ. 7.05 లక్షలు, షాపునం.2కు రూ.7.65 లక్షలు, షాపునం.3కు రూ.6.05 లక్షలు, షాపు నం.4 డబ్బకు రూ. 3.85 లక్షలకు వేలం పాటలో పాటదారులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి టెంట్‌లకు బహిరంగ వేలంపాట వేయగా రూ. 2.60 లక్షలతో కలుపుకుని మొత్తం రూ. 55.35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ఈ సొమ్మును తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం పేర బ్యాంక్ లో జమ చేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ బండ సాయగౌడు, గ్రామ సర్పంచ్ తలారి సాయిలు, ఉపసర్పంచ్ మాణిక్య రెడ్డి, ఏడుపాయల వన దుర్గదేవి సినియర్ అసిస్టెంట్ అచ్చన్నపల్లి శ్రీనివాస్ గౌడు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సంగారెడ్డి గణపతి ఆలయ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, రామాయంపేట ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్యాం, గ్రామ పెద్దలు గోపాల్‌రెడ్డి, అమర్‌సింగ్ రాథోడు, పాషా, ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప, వేలం పాటదార్లు, పోలీస్ సిబ్బంది సాయి కుమార్, మోహన్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో యాసంగిలో ప్రయోగాత్మకంగా సాగుచేసిన పత్తి పంటను శుక్రవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో సాగుచేసిన పత్తి పంట పూత, కాయలు బాగా వచ్చాయని తెలిపారు.గత వానాకాలంలో రైతులు అధిక సాంద్రత పద్దతిలో సాగుచేసిన పత్తి పంటలో అధిక దిగుబడులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణాధికారి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## మునిగడపలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ వసంతరావు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):** మండలపరిధిలోని మునిగడప, రాయవరం, అనంతసాగర్ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వసంత రావు రైతులతో కలిసి వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో ప్రస్తుతం మొగి పురుగు ఆశిస్తుందని, దాని నివారణకు రైతులు మొదటి దశగా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి ఎనిమిది కిలోలు వేసుకోవాలని లేదా ఫిప్రోనిల్ గుళికలు ఆరు కిలోలు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి భానుప్రకాష్, కిరణ్, రైతులు ఉన్నారు.

## పేద వధువుకు అండగా నిలిచిన ప్రజాప్రతినిధులు

**మర్కుక్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మంకుళ్ల మైసయ్య, యాదమ్మ దంప తుల కూతురు శైలజ వివాహానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్‌ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యబిక్షపతి, ఎంపిటిసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణల సౌజన్యంతో రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

**పుస్తెలు, మెట్టెలు అందజేత**

ఎర్రవల్లి గ్రామానికి చెందిన మైసయ్య, యాదమ్మ దంపతుల కూతురు శైలజ వివాహానికి పే బ్యాక్ సొసైటీ సభ్యులు పుస్తెమెట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పే బ్యాక్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన ఆడకూతురు వివాహానికి సహా యం చేయాల్సిందిగా సర్పంచ్ భాగ్యబిక్షపతి కోరడంతో ఆ కుటుంబానికి సహకరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బలరాజు, ఉపసర్పంచ్ కనకయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు పర్శరాం, యాదగిరి, పోచయ్య, నవీన్, బిక్షపతి, పే బ్యాక్ సొసైటీ సభ్యులు బిక్షపతి, కృష్ణ, పర్శరాం, నర్సింలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

**మర్కుక్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని నాగా రం మున్సిపాలిటీ మాజీ వార్డు సభ్యులు సాయినాథ్‌గౌడ్ తన సొంత ఖర్చు తో స్థానిక సర్పంచ్ ప్రవీణ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు వంట సామాగ్రిని కావాలని సర్పంచ్ అడుగగానే సమకూర్చినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి నేత

**ఝరాసంగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండలంలోని ఏడాకులపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు టిపిసిసి సభ్యులు వై నరోత్తం హాజరై నూతన వధువరులను ఆశీర్వఇంచారు. గ్రామానికి చెంఇన శివప్పపాటిల్ కుమారుడి వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు హాజరైన నరోత్తం నూతన దంపతులను ఆశీరించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, జహీరాబాద్ మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, నాయకులు మహ్మద్ యూసుఫ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సంగారెడ్డి, చెంగలన జైపాల్, మాజీ ఎంపిటిసి సభ్యులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడి అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పదవీ విరమణ పొందిన ఉద్యోగి అదృశ్యమైన సంఘటన సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట కాలనీ లో జరిగింది. ఎస్ఐ కథనం ప్రకారం... రాజంపేట కాలనీకి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎండబ్ల్యుఎస్ ఉద్యోగి మామిడి చంద్రమౌళి(62) ఈ నెల 22వ తేదీ రాత్రి 12.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పపెట్టకుండా బయ టకు వెళ్లాడు. బయటకెళ్లిన వ్యక్తి ఎంతకూ తిరిగి రాకపోవడంతో బంధు వులు, సన్నిహితుల వద్ద ఆచూకీకోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింద న్నారు. శుక్రవారం చంద్రమౌళి భార్య మామిడి భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అదృశ్యమైన వ్యకితన ఆచూకి తెలిస్తే పట్టణ పోలీసు ఠాణ 08455-276333, ఎస్ఐ నంబర్ 8712656718కు సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

## కుక్కల దాడిలో లేడికి గాయాలు

**కంది, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** కుక్కల దాడిలో లేడికి తీవ్ర గాయా లైన సంఘటన మండలంలోని తోపుగొండ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామంలోని వీధి కుక్కలు అటు గా వచ్చిన లేడిపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చాయి. విషయాన్ని గమనిం చిన గ్రామస్థులు కుక్కలను తరిమేసి ఇంద్రకరణ్ పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు అటవీ శాఖ అధికారులు తెలపడంతో ఇరు శాఖల అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాయాలకు గురైన లేడిని పశు వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్సలు అందించారు.



కుక్కల దాడిలో గాయపడిన లేడికి పోలీసులకు అప్పగిస్తున్న దృశ్యం

# ప్రజలపై అమ్మవార్ల కృప ఎల్లవేళలా ఉండాలి

### మంత్రి హరీష్‌రావు



రేబర్తిలో మాట్లాడుతున్న మ ంత్రి హరీష్‌రావు

**మద్దూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మద్దూర్ మండలం రేబర్తి గ్రామంలో దేవాల యాల విగ్రహ ప్రతిష్ట, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ మహా కుంభాభిషేక మహోత్సవంలో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి శుక్రవారం పాల్గొని స్వామి వార్లను, అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గ్రామంలో సీతారామ లక్ష్మణ, భక్తాంజనేయ,ముత్యాలమ్మ, పోచమ్మ గుడి నిర్మాణాలు చేపట్టి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగాఉందన్నారు. గ్రామ దేవతల అశీస్సులు గ్రామ ప్రజలపై ఉండి సుఖ: సంతోషాలతో అయురారోగ్యాలతో అమ్మవార్ల కృప గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండి గ్రామం మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం సర్పంచ్ నాం పల్లి సబితాచంద్రశేఖర్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి హరీష్‌రావుకు అందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడంతో పాటు కళాశాల ఏర్పాటుకు సిఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గ్రామంలో అసు పత్రి నిర్మించి డాక్టర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బద్దిపడగ కృష్ణారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులుగా సార్గు సత్యనారాయణ

రామాయంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :
తెలంగాణ ముదిరాజ్ మహాసభ రామాయంపేట మండల అధ్యక్షులుగా రాయిలాపూర్ గ్రామానికి చెందిన సార్గు సత్యనారాయణ నియామకమయ్యారు. ఈమేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాశ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మానెగల్ల రామకిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బోయిన స్వామిలు పాల్గొన్నారు.

## చదువులో ముందుండి, భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకోవాలి

నిజాంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :
నిజాంపేట మండల కేంద్రంలో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో విష్‌డమ్ ఫౌండేషన్ మోటివేషన్ స్పీకర్ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా, మంచి ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యా యులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ చారి, అలీ, రవి, దేవయ్య, సుచరిత రాణి, రాధిక, కవిత, మంజుల, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### నేడు జర్నలిస్టులకు ప్రత్యేక కంటి శిబిరం

సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:
సంగారెడ్డి నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఈనెల 25న,సంగారెడ్డిలోని సెయింట్ అంథోనీస్ డిగ్రీ కాళాశాలలో కంటి వెలుగు కార్యాక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉదయం 9గంటల నుండి 3గంటల వరకు జరుగుతుందని అన్నారు.జర్నలిస్టులు తమ గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు వెంట తీసుకెళ్ళాలని అన్నారు.

## పేదింటి వధువుకు పుస్తెమెట్టెలు అందజేత


పుస్తె మెట్టెలు అందజేస్తున్న బండారి గంగాధర్ తదితరులు

నర్సాపూర్, ఫిబ్రవరి 24.ప్రభాతవార్త:
నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామానికి చెందిన కీర్తి శేషులు గంట ప్రమీల కృష్ణ దంపతులు కూతురు రాజేశ్వరి వివాహానికి శుక్రవారం శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ తన వంతు సహాయంగా వధువు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఇట్టి పుస్తెమెట్టెలను కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆవంచ సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు జక్కుల శ్రీనివాస్‌లకు అందజేశారు. తల్లిదండ్రులు లేని సేదింటి వధువుకు పుస్తెమెట్టెలు అవందజేసినందుకు బండారి గంగాధర్ కు ఆవంచ గ్రామ ప్రజలు కీతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగులకు నగదు బహుమతి

షాద్‌నగర్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :
రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ ఆర్టీసీ డిపోను శుక్రవారం హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తంనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా జనవరి నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను అభినందించి నగదు ప్రోత్సహకాన్ని అందజే శారు. ఇదే విధంగా డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. బస్టాండ్ ఆవరణను పరిశీలించి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సూచనలు సలహా లు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ సత్యనారాయణ, శ్యామల, షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సిద్దేశ్వర పార్వతీదేవి కళ్యాణ మహోత్సవం

యాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరస్వామి పార్వ తీదేవి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారి ఒడి బియ్యం నైవేద్యం సమర్పణ సందర్బంగా సిద్దేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి తీర్ధ ప్రసాదాలు, నైవేద్యాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉద్యశ్రీ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అవుశాపూర్ పంచాయతీ సందర్శన

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:
మండలంలోని అవుశాపూర్ గ్రామ పంచాయతిని రాష్ట్ర పంచా యతీరాజ్ ఉప కమిషనర్ రవీంద్రరావు శుక్రవారం సందర్శించారు. పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధి పనులు, హరితహారం, డంపిం గ్‌యార్డు తదితర విషయాలపై గ్రామ సర్పంచ్ వై.కావేరిని అడిగితె లుసుకున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఉప కమిషనర్ వెంబడి జిల్లా పరిషత్ సీఈవో బి. దేవసహాయం, డీపీవో రమణమూర్తి, డీఎల్ పీవో, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ వై. కావేరి పాల్గొన్నారు.

## దోమ పాలెపల్లి రోడ్డు పనులు ప్రారంభం

దోమ.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :
దోమ నల్లలబాయి నుండి పాలెపల్లి వెళ్ళె రోడ్డు గుంతలు,రోడ్డుకు ఇరువైపుల చెట్లు ఉండి ప్రజలు రాక పోకలకు ఇబ్బందులు పడేవారు.ఈ విషయంపై పర్గి ఎమ్మెల్యే నిదులతో శుక్రవారందోమ సర్పంచ్ రాజిరెడ్డి, మండల రైతుసంఘం అధ్యక్షులు లక్ష్మయ్య, నరేందర్‌రెడ్డి రోడ్డు పనులు ప్రారంభించారు.రోడ్డు మెంటెనెన్స్ స్కీం ద్వారా 20 లక్షల రూపాయల నిదులు మంజురు అయినట్లు సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు.మాజి యంపిపి రాజగోపాలాచారి, రమేశ్, వెంకట య్య,గౌస్ పాల్గొన్నారు.

### మీ కంటెంట్ క్రియేటర్ ప్రయాణాన్ని అద్భుతంగా మొదలు పెట్టాలనుకుంటున్నారా

మీ కంటెంట్ క్రియేటర్ ప్రయాణాన్ని అద్భుతంగా మొదటు పెట్టాలని అనుకుంటున్నారా? మీరు అందరిలో ప్రత్యేకంగా ఉండటానికి ఉపయోగపడే నాలుగు అద్భుతమైన మోజ్ ఫిచర్లు ఇక్కడ ఉన్నాయి. మీరు మీ కంటెంటున్న ఈ ప్రపంచంలో షేర్ చేసుకునేందుకు సరైన సమయం కోసం వేచిచూస్తున్నారా? కంటెంట్ క్రియేటర్ కావాలని మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు నిరంతరం మిమ్మల్నీ ప్రోత్సహిస్తున్నారా? మీరు అనుని సమాధానమిస్తే మీరు చూస్తున్న మీకు ఎంతగానో ఉపయోగపడే అద్భుతమైన సమాచారం ఇక్కడ మీకోసం సిద్ధంగా ఉంది.

# ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి

నర్సాపూర్, ఫిబ్రవరి 24 .ప్రభాతవార్త:
ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న నిరుపేదల ఇళ్ళ స్థలాల క్రమబద్ధీకరణ కోసం 58, 59 జివోల ను విడుదల చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అదేవిదంగా సిఎం కెసిఆర్ నేతృత్వంలో58 , 59 జివోల ప్రకారం ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న నిరుపేదల ఇళ్ళను క్రమబద్ధీకరణ చేసి పట్టా సర్టిఫికెట్ల ను అందిస్తున్నామని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి లు అన్నారు.శుక్రవారం నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు క్రమబద్దీకరణ సర్టిపికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లో సిఎం కెసిఆర్ 58 జివో ను విడుదలచేసి ప్రభుత్వ భూముల్లో 125 గజాల స్థలంలో ఇళ్ళు నిర్మించుకున్న నిరుపేదలకు ఉచితంగా ఇళ్ళ స్థలాల సర్టిఫికెట్లను ఇస్తుండగా 59 జివో ను విడుదల చేసి 125 గజాలు అంతకంటే ఎక్కువ స్థలంలో ఇళ్ళు నిర్మించుకున్న వారు మార్కెట్ విలువను బట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.ఇళ్ళు లేని నిరుపేదలు ఎన్నో సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలంలో ఇళ్ళు నిర్మించుకొనిపట్టాలు పొందని వారికి రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసి పట్టా సర్టిపికెట్లను ఇస్తుందని తెలిపారు. 125 గజాల స్థలంలో ఉన్న పేదవారి ఇళ్ళకు ఉచితంగానే పట్టా సర్టిపికెట్లను అందజేస్తుండగా 125 ఆ పైన 150 గజాల వరకు స్థలంలో ఉన్న వారి పేదల ఇళ్లకు మార్కెట్ విలువను బట్టి రూపాయిలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు, అప్పుడు వారికి కూడ పట్టా సపర్టిపికెట్లను అందజేయడం జరుగుతుందని వారు తెలిపా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

రు.ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో 65 మంది పేదల ఇళ్ళకు క్రమబద్దీకరణ సర్టిపికెట్లను అందజేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మేలు కోరి ఈ 58 మరియు 59 జివోలను ప్రవేశ పెట్టి ప్రబుత్వ స్తలాల్లోని ఇళ్ళను క్రమబద్దీకరణ చేస్తుండగా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల తహాశీల్దార్ ఆంజనేయులు,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అ:శోక్‌గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,మార్కెటన కమిటీ వైసన చైర్మన్ హాబీబ్‌ఖాన్, నాయకులు జ్ఞానేశ్వర్, ఆంజనేయులుగౌడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## హామీల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

### సింగాయిపల్లి గోపి, వాల్దాస్ మల్లేష్ గౌడ్

నర్సాపూర్, ఫిబ్రవరి 24.ప్రభాతవార్త:
ప్రజలకు లేనిపోని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడ అమలు కాలేదన్నారు. ఈమేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు 3 ఎకరాల భూపంపిణీ , బ్యాంక్ రుణమాఫీ, తదితర హామీలు ఒన్నో ఇవ్వగా ఇప్పటికి నేరవేరలేదన్నారు. ఇదిలా వుండగా నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేసిందేమి లేదని వారు మండిపడ్డారు. ఈమేరకు బిఆర్ఎస్ పార్టీ పై ప్రజ.ల్లో విశ్వాసం కోల్పోయిందని అన్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ మేరక ప్రజల అశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ అదికారం చేపడుతుందని అదేవిదంగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేయడం ఖాయమన్నాధీమాను వారు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు నల్లరవిగౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, పట్టణ కార్యదర్శి బాల్‌రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### సిఎస్ శాంతి కుమారి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎస్ శాంతి కుమారి

సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:
శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాదికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58,59 ప్రభ్తువ జి.ఓ.ల ప్రకారం చేయవలసిన ప్రమ బద్దీకరణ పోడు భూములు ,అయిల్ ఫామ్ సాగుపూ జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించారు.సిఎస్ మాట్లాడుతూ పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామ కంఠం శిఖం, వక్ఫ్,దేవాదాయ భూముల క్రమబద్దీకరణ చేసేందుకు గల అవకాశం ప్రాతిపదికన అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు.పోడు భేములు పంపిణి సంబందించి జిల్లా స్తాయి కమీటీల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. విడియో కాన్పరెన్స్‌లో జిల్లా నుండి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్,ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి తదితరులు పాల్గోన్నారు.


సమావేశంలో పాల్గోన్న కలెక్టర్ ఎ.శరత్, జెసి వీరారెడ్డి

## మండలానికి చేరిన గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర

యాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త
గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న జన గాం జిల్లా పాలకుర్తిలో ప్రారంభమైన పంచాయితీ కార్మికుల పాదయాత్ర 13వ రోజు వరకు మూడు జిల్లాల మీదుగా 260 కిలోమీటర్లు తిరిగి శుక్రవారం యాచారం మండలంలో గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చేరుకుంది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, సీఐటియు, డివైఎఫ్‌ఐల ఆధ్వర్యంలో పూలదండలతో స్వాగతం పలికారు. అనంతరం గునగల్ గ్రామపంచాయితీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సభలో పాదయాత్ర బృందానికి కారో బార్లు, సిబ్బంది దండలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. అనం తరం పలువురు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టా లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గ్రామపంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు జగదీష్, వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదరి ్శ కిషన్, బ్రహ్మయ్య, పుష్ప, కందుల శ్రీరాములు, అరుణ, జంగయ్య, చందు, కారోబార్లు కృష్ణ పాల్గొన్నారు.


పంచాయితీ కార్మికుల పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ.శరత్

## మండల పరిషత్ అధికారులతో కలెక్టర్ సమావేశం

సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ శుక్రవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని మండల పరిషత్ అధికారుల (ఎంపిఓలు)తో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో మధ్యాహ్నం విద్యుత్ బల్బులు వెలుగకుండా చుడాలని సూచించారు. పంచాయతీ కార్యాదర్శులు గ్రామంలో సమయానికి వచ్చేలా ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,ఆర్డీవోలు,ఎంపిఓలు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశుడి ఆదాయం రూ.25లక్షలు


కేతకి ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జరాసంగంలో పార్వతీ దేవితో కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరుడి 56 రోజుల ఆదాయం 25లక్షలు అని దేవాదాయ, ధర్మదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రంగారవు, శ్రీశ్రీశ్రీ కేతకి ఆలయ ఇఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశంలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా స్వామి వారికి 56 రోజులకు గాను 25లక్షల 18వేల 543 రూపాయలు చెల్లించుకున్నారన్నారు. ఆలయ హుండీని పోలీసుల పర్యవేక్షణలో, సీసీ కెమెరాల నిఘా నీడలో కామారెడ్డికి చెందిన శ్రీ రాజరాజేశ్వరి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో లెక్కించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి ధర్మకర్తలు జీ నాగన్న, సంగన్న ముదిరాజ్, ఎంపి నాగన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్‌లో ఘనంగా ప్రారంభమైన అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌ల ఉత్సవాలు

పూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :
పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల మందిరాల 7వ వార్షికోత్సవం సందర్బంగా మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భాగం గా మొదటిరోజు గణపతిపూజా,పుణ్యాహచనం కార్యక్రమాలు ఘనంగా జరిగా యి.ఈ సందర్బంగా సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉత్సవాల నిర్వాహణ కోసం మందిరాల కమిటీ సభ్యులకు రూ.66వేల 6వందల 66 నగదు రూపేనా విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే అంబభవాని,సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు భారీఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.రెండవరోజు శనివారం గణపతిపూజా,యజ్ఞాల కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.ఆదివారం అభిషేకం,ఊరేగింపు, పూర్ణాహు తి, సంతు సేవాలాల్ మహరాజ్ పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహరాజ్ కమిటీ నాయకులు రాము,గోపాల్, బాలు,రాంజీ, రాజా,వినోద్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంత ఉపయోగం : ఎంపిపి

పూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :
నిరుపేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.గతంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుప త్రిలో చికిత్స తీసుకొని కోలుకున్న పూడూరు మండలం కడ్మూరు గ్రామానికి చెందిన కలాల్ అర్వింద్‌గౌడ్ కుటుంబీకులకు శుక్రవారం సిఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరి అయిన రూ.17వేల 5 వందల చెక్కును అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని,వాటిని ప్రతిఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు కలాల్ మాణిక్యంగౌడ్, నాయకులు బి పోచయ్య,బాదితుడి తండ్రి నర్సింలుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త :
కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని కండ్లకోయలో ప్రజాగోస బిజెపి బరోసా కార్యక్రమ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అభివృద్ధిని మరిచిపో యిందని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేయకుండా, ఉచిత ఎరువులు అం దించకుండా రైతన్నను నట్టేట ముంచిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, డ్వాక్రా గ్రూపు మహిళలకు పావల వడ్డీ ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణలో అమలు చేయడం లేదని అన్నారు. బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహ న్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి తదితరులు పాల్గొన్నారు.

## కోటచింతల జాతర గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చౌడాపూర్ ఫిబ్రవరి24,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గల కోట చింతల బసవేశ్వర స్వామి జాతర మహోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆవిష్కరించారు.దేవస్థాన కమిటీ సభ్యులు శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు.జాతర ఉత్సవాలు,మార్చ్ రెండవ తేది నుంచి 5వ.తేది వరకు విశిష్టమైన కార్యక్రమాలు ఉంటాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు రంగయ్య,ఉదయ్ శంకర్,మల్లేష్, నవీన్,యశ్వంత్, నరేష్, శ్రీకాంత్, చరణ్,పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం పూర్తి : ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
వదిలి వేయబడిన,క్లెయిమ్ చేయలేని వాహనాల వేలం శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి అయింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఈ బహిరంగ వేలానికి ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని బహిరంగ వేలంలో 11త్రిచక్ర వాహనాలు,18 ద్విచక్ర వాహ నాలను ఉంచడం జరిగిందన్నారు.ఈ వాహనాలను ఉపయోగించకూడదు వీటిని డిమాలిష్ చేసి తీసుకొని వెళ్లాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వీధి కుక్కల వృద్ధిపై నివారణ చర్యలు చేపట్టండి : చైర్మన్ కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:
వీధి కుక్కల వృద్ధిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోచా రం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చిన్న పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు, వీధి కుక్కలు విచ్చలవిడిగా వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీధి కుక్కల బారిన చిన్న పిల్లలు పడకుండా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిన్న పిల్లల తల్లితండ్రులను పిల్లలు వీధుల్లోకి రాకుండా చైతన్యపరిచేందుకు విరివిగా ప్రచారం నిర్వహించాలని కోరారు. కుక్కలు సంతానోత్పత్తి కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అసరముందని ఈ మేరకు చర్య లు తీసుకోవాలని కోరారు. నారపల్లిలో జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధి కుక్కల దాడులకు సంబంధించి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. వీధి కుక్కల బారిన వారు హెల్ప్‌లైన్ నెంబరు 14420 లేదా 8985773105 నెంబర్లకు సమాచా రం ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ ఎ. సురేశ్, మేనేజర్ నర్సింహులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సిఎం సహాయనిధి చేక్కులు పంపిణీ

పరిగి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :
నిరుపేదలకు సిఎం సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పరిగి నియోజకవర్గానికి చెందిన పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు.అనా రోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందించడం జరిగిందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకులు ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ ప్రెసిడెంట్లు,అనుచరులు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త
ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో కొడంగల్ పట్టణంలో అభివృద్ది పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ కౌన్సిలర్ మధుసు దన్‌యాదవ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో గాడిబాయి శివాలయంలో శివస్వాములకు భోజనశాల నిర్మించాలని ఆలయ అర్చకులు కిట్టుస్వామి,శివస్వాములు అభ్యర్ధన మేరకు ఇటీవలే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే షెడ్డు నిర్మాణానికి సంబందించిన పనులు చేపట్టాలని ఆదేశించడంతో శుక్రవారం దగ్గరుండి షెడ్డు నిర్మాణ పనులను చేయి స్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్ తెలిపారు.షెడ్డు నిర్మాణం పట్ల ఆలయ అర్చకులతో పాటు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా కిట్టుస్వామి, కురుమయ్య, బండిగో పాల్,గూటం భీమయ్య ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి హయాంలోనే కొడంగల్ అభివృద్ధి

### -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గం అభివృద్ది కేవలం రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగిం దని,ప్రస్తుత ఎమ్మెల్యే కొత్తగా ఇక్కడ చేసింది ఏమి లేదని కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన కొడంగల్‌లో స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతు గత ఎన్నికలకు ముందు మంత్రులు కేటీఆర్,హరీష్‌రావులు అనేక వాగ్దానాలు చేసినా నేటికి అమలుకు నోచుకోలే దని ఆరోపించారు.కొడంగల్‌ను దత్తత తీసుకుంటానని చెప్పిన మంత్రి కేటీఆర్ ఈ ప్రాంత అభివృద్ది ప్రత్యేకంగా నాయాపైసా కేటాంచిన దాఖలాలు లేవ న్నారు.నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే 2 ఏళ్ళలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంత ప్రజలు కాళ్ళు కడుగుతానన్న కేటీఆర్, హరీష్‌రావులు 5 ఏళ్ళు గడుస్తున్నా ఎందుకు నోరు పెదపడం లేదని ప్రశ్నించారు.అభివృద్ధి చేస్తు న్నాని గొప్పలు చెబుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్‌లో కొత్తగా చేసిన అభివృద్ది ఏమిలేదన్నారు.సీసీ రోడ్లు, పింఛన్‌లు, కళ్యాణలక్ష్మీ, షాదీము బారక్, రైతుబంధు,సీఎంఆర్ఎఫ్ తదితర పథకాలు రాష్ట్రవ్యాప్తంగా మంజూరౌవుతున్నాయని,అంతేతప్ప కొత్తగా నరేందర్‌రెడ్డి పథకాలు, ఫ్యాక్టరీలు మంజూరీ చేయించింది ఏమిలేదన్నారు.గతంలో రేవంత్‌రెడ్డి హయంలో స్వంత నిధులతో స్థలం కొనుగోలు చేసి బస్‌డిపో ఏర్పాటు చేయించారని,అంతేగాక కోస్గీలో పాలిటెక్నిక్ కళాశాల,విద్యుత్ సబ్‌స్టేషన్‌లు మంజూరీ,కొడంగల్‌లో 50 పడకల ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఫైర్‌స్టేషన్ తదితర వాటిని రేవంత్‌రెడ్డి మంజూరీ చేయించారని గుర్తు చేశారు. అంతేగాక కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకానికి 69జీఓ ద్వారా నిధులు మంజూరీ చేయించగా ఎక్కడ రేవంత్‌రెడ్డికి పేరు వస్తుందోనని పథకాన్ని తుంగలో తొక్కారని విమర్శించా రు.మరోపక్క వికారాబాద్-క్రిష్ణ రైల్వేలైన్ ఏర్పాటుకు కేంద్రం నుంచి మంజూరీ చేయించగా రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించకుండా సీఎం పేషీలో ఫైల్ పెండింగ్‌లో ఉందని,కనీసం సీఎంతో మాట్లాడి ఫైల్ క్లియరెన్స్ చేయించే దమ్ము నరేందర్‌రెడ్డికి లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసుగుచెందారని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి విజయ ఢంకా మోగించి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,ఎండీ.ముస్తాక్,పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం,ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి